# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# ప్రాంతీయ వార్తలు

తేదీ: 05-06-2024 సమయం : సాయంకాలం 6 గం. 10 ని.లు

## ముఖ్యాంశాలు

- ఎన్డీయే కూటమి నేతలు నూతన ప్రభుత్వ ఏర్పాటు దిశగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును మరికాసేపట్లో కలవనున్నారు.
- ఎన్డీయే కూటమికి ఘన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు.
- ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఈరోజు జరుపుకుంటున్నాం.
- రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు విస్తరించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ఎన్డీయే కూటమి నేతలు నూతన ప్రభుత్వ ఏర్పాటు దిశగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును మరికాసేపట్లో కలవనున్నారు. ఈరోజు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాసంలో కూటమి నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భారతీయ జనతాపార్టీ, తెలుగుదేశం, జనతాదళ్ యూనైటెడ్ పార్టీలతో కలుపుకుని మొత్తం 15 పార్టీల నేతలు హాజరయ్యారు. మరికాసేపటిలో రాష్ట్రపతి భవన్‌లో ద్రౌపతి ముర్మును కలిసి నూతన ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించనున్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

తెలుగుదేశం పార్టీ, జనసేన - భారతీయ జనతా పార్టీల కూటమికి ఘన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం మొదటి సారి ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఈ రోజు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అనూహ్య మద్దతు తెలిపి గెలిపించారని సంతోషం వ్యక్తం చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషి వల్లే విజయం దక్కిందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్ తరాల కోసం ముందుకెళ్తామని పేర్కొంటూ....

(వాయిస్ 30 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఈరోజు కేంద్ర మంత్రి మండలి సమావేశమయ్యింది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రస్తుత మంత్రి మండలిని రద్దు చేస్తున్నట్లుగా నిర్ణయం తీసుకున్నారు. ఈ రోజు రాష్ట్రపతి భవన్ చేరుకున్న ప్రధాని మంత్రి, మండలి రద్దుతో పాటు తన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించారు. ప్రధానమంత్రి రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. నూతన ప్రభుత్వం అధికారం చేపట్టే వరకు కొనసాగవలసిందిగా నరేంద్ర మోదీని రాష్ట్రపతి కోరారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ భారీ ఆధిక్యంతో  గెలిచి చరిత్ర సృష్టించామని జనసేన పార్టీ అధినేత కె. పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ తరఫున పోటి చేసి విజయం సాధించిన ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఈరోజు మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. తాను ఎమ్మెల్యేగా, జవాబుదారీతనంగా వ్యవహరిస్తానన్నారు. పిఠాపురంలో తన గెలుపునకు కృషి చేసిన పి వి న్ వర్మకు కృతజ్ఞతలు తెలియజేశారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగ బాబు మాట్లాడుతూ…. జన సైనికులు, వీరమహిళలు పట్టుదలతో చేసిన కృషి ఫలితంగానీ ఇంతటి విజయం సాదించమని ఆయన పేర్కొన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

విశాఖలోని జగదాంబ జంక్షన్ సమీపంలో నిర్మిస్తున్న క్లాక్ టవర్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగర సుందరీకరణలో భాగంగా జీవీఎంసీ పరిధిలోని ఈరోజు ఆయన క్లాక్ టవర్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… నగరంలోని కూడళ్ల అభివృద్ధిలో భాగంగా ఈ క్లాక్ టవర్ నిర్మాణ పనులను చేపట్టామని, దీనికి ఆకర్షణీయమైన రంగులు వేసి అందంగా తీర్చిదిద్దుతామని కమిషనర్ తెలిపారు. అనంతరం జగదాంబ జంక్షన్ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు జరుగుచున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. లేపాక్షి జంక్షన్ వద్ద వాహనాలు రాకపోకలకు ఎటువంటి ఆటకం కలగకుండా సర్కిల్ నిర్మాణం పనులు చేపట్టాలని, అలాగే రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయడంతో పాటు, కొత్త రోడ్డు జంక్షన్ వద్ద కల్వర్టు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కమీషనర్ ఆదేశించారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ఆంధ్రప్రదేశ్ శాసన సభ రద్దు అయినట్లు రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఈరోజు పత్రికా ప్రకటనలో తెలియజేశారు. నిన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో 15వ అసెంబ్లీని గవర్నర్ రద్దు చేశారు. కాగా నూతన ప్రభుత్వం ఏర్పాటు అయినంతవరకూ కొనసాగాలని జగన్ మోహన్‌కి గవర్నర్ సూచించారు.

విరామం

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలపాటి గిరిధర్ పిలుపునిచ్చారు. ఈరోజు అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు.  ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సుప్రీం కోర్టు మీడియేషన్ కన్సిలియేషన్ ప్రాజెక్టు కమిటీకి

చెందిన మధ్యవర్తిత్వ జాతీయ శిక్షకులు డాక్టర్ అతిధిచౌదరి, నిషా సక్సేనా, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రతీ ఏటా జూన్ 5న ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం 1972 నుంచి అనవాయితీగా వస్తుంది. పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను తెలియచేయడం, అవసరమైన సహాయక చర్యలను చేపట్టడం ద్వారా పర్యావరణ సంరక్షణ గురించి అవగాహన పెంచడం దీని ముఖ్య ఉద్దేశ్యం. భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరవు స్థితిస్థాపకత అనే ఇతి వృత్తంగా ఈనాటి పర్యావరణ దినోత్సవంలో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

ఏలూరు జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సమర్ధవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ మేరీ ప్రశాంతి అభినందించారు. ఈ రోజు ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది వారికి కేటాయించిన విధుల్ని నిబద్ధతతో నిర్వర్తించారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించమని ఎస్పీ వెల్లడించారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

రానున్న మూడు, నాలుగు రోజుల్లో దక్షిణ ఒడిశాలోని కొన్ని ప్రాంతాలు, పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి తెలియజేస్తూ…

(వాయిస్ 30 సెకన్లు)

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పర్యావరణాన్ని కాపాడాలని శ్రీకాకుళం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. ఈ రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రకృతి సమతుల్యత కోసం మొక్కలను పెంచడం బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. పశ్చిమ గోగావరి జల్లా డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ శ్రీనివాసులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో మొక్కలు కీలక భూమిక పోషిస్తాయని అన్నారు. హోమియోపతి కళాశాలలో మొక్కల ఆవశ్యకతను వివరించేందుకు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు అప్పగించడం, అవగాహన సదస్సు నిర్వహించడం శుభపరిణామని అన్నారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

తిరుమలలో భక్తుల రద్దీ తగ్గుముఖం పట్టడంతో టోకెన్లు లేని భక్తులకు 6 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. నిన్న స్వామివారిని 76 వేల 291 మంది భక్తులు దర్శించుకోగా, 28 వేల 495 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం 3.14 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని అధికారులు వెల్లడించారు.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = =